మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

www.ntnews.com
/ntdailyonline

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

NAMASTE TELANGANA

బుధవారం WEDNESDAY 21.2.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 12+ 8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 12+ 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 237 ‖ వెల (Price) రూ.6.50


ద్వాదశి

బుధవారం, సూర్యోదయం: 6-40, సూర్యాస్తమయం: 6-20. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం శుక్ల పక్షం తిథి: ద్వాదశి ఉదయం 11-28 వరకు, తదుపరి త్రయోదశి. నక్షత్రం: పునర్వసు పగలు 2-18 వరకు. వర్జ్యం: రాత్రి 11-07 నుంచి రాత్రి 12-52 వరకు. రాహుకాలం: పగలు 12-29 నుంచి పగలు 1-57 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-06 నుంచి పగలు 12-53 వరకు. అమృతకాలం: ఉదయం 11-41 నుంచి పగలు 1-25 వరకు.



చండీగఢ్ మేయర్ పీఠం
## ఆప్‌దే
సుప్రీం కోర్టు సంచలన తీర్పు
› 7



మేడారంలో మంగళవారం కన్నెపల్లి నుంచి జంపన్నను తీసుకొస్తున్న పూజారులు

## నేటి నుంచి మేడారం మహాజాతర

- సాయంత్రం గద్దెలపైకి సారలమ్మ ఆ వెంటే గోవిందరాజులు, పగిడిద్దరాజులు
- భారీ సంఖ్యలో తరలివస్తున్న భక్తులు
- ఇప్పటికే 60 లక్షల మంది మొక్కులు
- రూ.105 కోట్ల నిధులతో వసతులు
- సీసీ, డ్రోన్ కెమెరాలతో పోలీస్‌శాఖ నిఘా
- తపాలాశాఖ ద్వారా బంగారం మొక్కులు
- భక్తులకు రవాణా, వైద్య, పారిశుద్ధ్య సేవలు

› 3

# కాంగ్రెస్ గూండాగిరి

## ముగ్గురు యువకులపై ఇనుపరాడ్డుతో జమ్మికుంట కౌన్సిలర్ దాడి

### ఇద్దరి పరిస్థితి విషమం.. నిందితుడు మంత్రి పొన్నం అనుచరుడు



జమ్మికుంట మున్సిపల్ పరిధిలో మంగళవారం యువకుడిపై ఇనుపరాడ్డుతో దాడిచేస్తున్న కాంగ్రెస్ కౌన్సిలర్ రవీందర్; దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న మరో యువకుడు మల్లయ్య



- ప్రభుత్వ భూమి కబ్జా
- ఫిర్యాదు చేసినవారిపై విచక్షణారహిత దాడి
- నిందితుడి అరెస్టు
- రిమాండ్‌కు తరలింపు
- నిందితుడిని శిక్షించాలని కౌశిక్‌రెడ్డి డిమాండ్

జమ్మికుంట, ఫిబ్రవరి 20: అధికారంలోకి వచ్చిన రెండు నెలలు పూర్తికాకముందే కాంగ్రెస్ నేతలు దౌర్జన్యాలు మొదలుపెట్టారు. వారి కబ్జాలు, దోపిడీలకు అడ్డువచ్చినవారు ఎవరైనా సరే దాడులు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని రామన్నపల్లి 3వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్ తన భూ కబ్జాలపై అధికారులకు ఫిర్యాదు చేసిన స్థానిక యువకులపై మంగళవారం ఇనుప రాడ్డుతో విచక్షణారహితంగా దాడిచేసి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ దాడిలో తీవ్రంగా › 8వ పేజీలో



## జగజ్యోతి నగధగలు

- ఆమె ఇంట్లో 3.5 కిలోల బంగారం
- వజ్రాలు, వడ్డాణాలు, తీరొక్క నగలు
- కోట్లాది విలువైన స్థిరాస్తి పత్రాలు, 65.50 లక్షల నగదు స్వాధీనం
- ఆస్తుల విలువ రూ. 15 కోట్లు పైనే
- ఏసీబీ వలలో గిరిజన శాఖ అధికారి
- గుండె నొప్పి అంటూ హైడ్రామా..
- ఉస్మానియా దవాఖానలో చికిత్స
- నేడు రిమాండ్‌కు తరలింపు

హైదరాబాద్/నాంపల్లి కోర్టులు, ఫిబ్రవరి 20 (నమస్తే తెలంగాణ): లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన గిరిజన సంక్షేమశాఖ ఇన్‌చార్జి సూపరింటెండెట్ ఆఫ్ ఇంజినీర్ (ఎస్‌ఈ) కే జగజ్యోతి అవినీతి చిట్టా పెద్దగానే ఉన్నది. ఆమె ఇంట్లో సోదాలు జరిపిన అధికారులు వజ్ర వైడూర్యాలతోపాటు తీరొక్క నగలు, వడ్డాణాలు, బంగారు గొలుసులు, రత్నాలు పొదిగిన › 8వ పేజీలో

# నీళ్లు ఉత్తమ్‌చ్చుటే!

## ఇరిగేషన్ మంత్రి ఇలాకాలో నీళ్ల కరువు.. ఉత్తమ్ జిల్లాలో ఎండుతున్న పంటలు

*ఒకవైపు మేడిగడ్డపై కాంగ్రెస్ కుట్రలు.. మరోవైపు ఉన్న నీళ్లను వాడుకోలేని అసమర్థత.. కనీసం చెరువులు, కుంటలు నింపుదామన్న సోయిలేని ప్రభుత్వం. కాలువలకు నీళ్లిచ్చి పంటలను కాపాడుకుందామన్న ధ్యాసలేని కాంగ్రెస్ మంత్రులు. ఫలితంగా పొట్ట దశలో ఉన్న పంటలు ఎండిపోతున్నాయి. కండ్లెదుటే ఎండిపోతున్న పంటలను కాపాడుకునే దారి లేక, చివరకు వాటిలో పశువులను మేపుతున్న దైన్యం. ఇదీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నియోజకవర్గంలోని దుస్థితి. అక్కడి రైతుల దయనీయ గాథ.*

- నాగార్జునసాగర్ ఎడమకాల్వ ఆయకట్టులో దైన్యం
- నీటి విడుదల లేక అడుగంటుతున్న భూగర్భజలాలు
- బోర్లు, బావులపైనే ఆధారపడి రైతుల వరి సాగు
- 10 నుంచి 20 వేల ఎకరాల పంటపై ప్రభావం
- పొట్టకొచ్చిన పంటను కాపాడేందుకు విశ్వప్రయత్నాలు
- ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూపులు

**ఇప్పటికైనా నీళ్లివ్వకుంటే అన్నదాతల బతుకు ఆగమే**

నల్లగొండ ప్రతినిధి/గరిడేపల్లి, ఫిబ్రవరి 20(నమస్తే తెలంగాణ): సాక్షాత్తు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న హుజూర్‌నగర్ నియోజకవర్గమే సాగు నీళ్ల కోసం అలమటిస్తున్నది. చేతికొచ్చిన పంటలు ఎండిపోతున్నాయి. నీళ్లు లేక, నెర్రెలు బారిన పొలాల్లోని వరి పైరు తల వాలుస్తున్నాయి. నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలో ఉన్న ఈ నియోజకవర్గంలో గత యాసంగిలో 1,38,232 ఎకరాల్లో వరి పంట సాగైంది. ఈసారి నాగార్జునసాగర్‌లో తగినన్ని నీటి నిల్వలు లేకపోవడంతో యాసంగికి అధికారికంగా సాగునీటిని విడుదల చేయలేదు. దీంతో ఈ ప్రాంత రైతులు బోర్లు, బావుల మీద ఆధారపడి వరి సాగుకు ఉపక్రమించారు. ఇప్పటికే ఉన్న బోర్లు, బావులకు తోడు › 8వ పేజీలో




హుజూర్‌నగర్ నియోజకవర్గం జాన్‌పహాడ్ సమీపంలో నీరులేక ఎండుతున్న పొలాన్ని పశువుల మేతకు వదిలేసిన రైతు



కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన అన్నారం బరాజ్‌ను మంగళవారం పరిశీలిస్తున్న నిపుణుల బృందం

# అన్నారం బరాజ్ సేఫ్

- బరాజ్‌కు వచ్చిన ఆపదేమీ లేదు.. పిల్లర్లకు ఎలాంటి ప్రమాదం లేదు
- సీపేజ్‌లకు ట్రీట్‌మెంట్ సరిపోతుంది.. చిన్నచిన్న లోపాలు సవరిస్తే సరి
- ఇన్వెస్టిగేషన్ వెంటనే పూర్తి చేయాలి.. రాష్ట్ర నిపుణుల బృందం సూచన
- బరాజ్ అప్‌స్ట్రీమ్, డౌన్‌స్ట్రీమ్ పరిశీలన.. మేడిగడ్డలో పిల్లర్ల సందర్శన
- అధికారులతో భేటీ.. మరమ్మతు పనులపై ఎన్‌డీఎస్‌ఏకు ప్రతిపాదనలు

› 2

**రాజీవ్ భీమాకు రేవంత్ గండి** | సొంత నియోజకవర్గం కొడంగల్ కోసం ప్రాజెక్టుకే ఎసరు › 2



## 3 రాజ్యసభ స్థానాలు ఏకగ్రీవం

వద్దిరాజు, రేణుకాచౌదరి, అనిల్‌కుమార్ ఎన్నిక › 3

మూడు నామినేషన్ల తిరస్కరణ

ఎన్నడూ జై తెలంగాణ అనని వ్యక్తి
అమరులకు నివాళి అర్పించని వ్యక్తి
# మనకు ముఖ్యమంత్రి

- ఉద్యమంలో పాల్గొనకపోగా ఉద్యమకారులపై తుపాకీ ఎత్తిండు
- కేంద్రంలో కాంగ్రెస్ గెలువదు.. ఆరు గ్యారెంటీలు అమలుకావు
- ప్రధాని మోదీ ఒక్క ప్రాజెక్టుకైనా జాతీయ హోదా ఇచ్చారా?
- గల్లీలో, ఢిల్లీలో ఎవరున్నా.. తెలంగాణకు బీఆర్‌ఎస్ పార్టీనే రక్ష
- లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ సత్తా చాటాలి: హరీశ్‌రావు
- కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని భరోసా



*కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వస్తేనే రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలు అమలవుతాయని సీఎం రేవంత్ అంటున్నరు. కేంద్రంలో ఆ పార్టీ అధికారంలోకి వచ్చేది లేదు.. ఇక్కడ హామీలు అమలయ్యేది లేదు. అరచేతిలో వైకుంఠం చూపించి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది.*
**-హరీశ్‌రావు**

రంగారెడ్డి, ఫిబ్రవరి 20 (నమస్తే తెలంగాణ): తెలంగాణ కోసం ఏనాడూ ఉద్యమం చేయని వ్యక్తి, ఏనాడూ తెలంగాణ అమరవీరుల స్థూపం దగ్గర ఒక పువ్వు పెట్టని వ్యక్తి, శ్రద్ధాంజలి ఘటించని వ్యక్తి, ఉద్యమకారులపై తుపాకీ ఎక్కుపెట్టిన వ్యక్తి ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉండటం బాధాకరమని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. తెలంగాణపై గులాబీ జెండాకు ఉన్న ప్రేమ కాంగ్రెస్‌కు, బీజేపీకి ఉండదని, వారి రాజకీయాలు ఓ గేమ్‌లా ఉంటాయని తెలిపారు. బీఆర్‌ఎస్ ఒక్కటే తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం పని చేస్తున్నదని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచే › 3వ పేజీలో



కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి జాతీయ రహదారులుగా మార్చాల్సిన రోడ్ల జాబితాను అందజేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## జాతీయ రహదారిగా ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగం

- ప్రకటించేందుకు అంగీకరించిన కేంద్ర ప్రభుత్వం
- యుటిలిటీస్ తరలింపు ఖర్చును భరించేదీ కేంద్రమే
- సీఎం రేవంత్ విజ్ఞప్తులకు గడ్కరీ సానుకూలత

› 2

## గ్రేటర్‌లో సొరంగ మార్గాలు

- ఐదుచోట్ల 39 కి.మీ.పొడవున టన్నెల్ రోడ్లు
- ఐటీసీ కోహినూర్ కేంద్రంగా 3 మార్గాలు
- జీవీకేమాల్ నుంచి నానల్‌నగర్ వరకు
- నాంపల్లి నుంచి చాంద్రాయణగుట్ట వరకు
- ఈవోఐ టెండరు పిలిచిన జీహెచ్‌ఎంసీ

› 2

**ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేలా నిర్ణయం**








